


మంత్రి పొన్నం ప్రభాకర్

మంత్రి సీతక్క



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

సర్కారు లక్ష్యాలు నెరవేర్చండి..

హనుమకొండ సిటీ, జనవరి 20: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉమ్మడి జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శనివారం ఆయన వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చారు. హనుమకొండలోని కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల అభివృద్ధి అంశంపై అంతర్గతంగా సమీక్ష జరిపారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచం ద్రునాయక్, ఎమ్మెల్యేలు మురళీనాయక్, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, యశస్వినీరెడ్డితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉదయం 11:30గం టలకు ఆరంభమైన సమీక్ష.. సాయంత్రం 5:15గంటల వరకు కొనసాగింది. ప్రతీ జిల్లాలోని నియోజకవర్గాల వారిగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష జరిపారు. అధికా రుల నుంచి నివేదికలు కోరారు. ఎమ్మెల్యేల ప్రతిపా దనలను మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఆయా నియోజకవర్గాల అభివృద్ధి, ప్రజల సమస్యలు, పరిష్కా ర చర్యలు, నిధుల వ్యయం, కేటాయింపు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఎమ్మెల్యేల ప్రతిపాదనలు సేకరించి వాటిని ఆచరణలో పెట్టే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఇరిగేషన్, పంచాయతీరాజ్ పనులే కీలకంగా..

వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ పనులే కీలకంగా సమీక్ష జరిగింది. జిల్లాలోని వ్యవసాయ సాగు, తాగునీటి వనరులు, ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు, పూర్తయినవి, అమల్లో ఉన్నవి, ఇంకా ప్రారంభించని ప్రాజెక్టుల విషయాలను మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చర్చించారు. అదే విధంగా పంచాయతీరాజ్ శాఖ పనులును సమీక్షించారు. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గాల వారిగా ప్రకటిం చిన ప్రాజెక్టులను అధికారుల నుంచి అడిగి తెలుసుకు న్నారు. ప్రకటించిన ప్రాజెక్టులు ఆచరణలోకి వచ్చా యా.. లేదా.. అసలే చేపట్టనివి ఎన్ని? ప్రారంభించి వదిలేసినవి ఎన్ని? అనే వివరాలను అధికారుల నుంచి సమగ్రంగా సేకరించి సమీక్ష జరిపారు. ప్రతీ నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు, నిధుల కేటా యింపు, నిర్దేశిత లక్ష్యాలు, అభివృద్ధి పనుల ముగింపు అంశాలపై అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు లు, కంప్యూటరీకరణను చర్చించారు. రెండు పడక గదుల నిర్మాణం, పంపిణీ వివరాలను సమీక్షిం చారు. 12 నియోజకవర్గాల పెండింగ్ సమస్యల పరిష్కార చర్య లు చేపట్టాలని, అభయహస్తం హామీలను నెరవేర్చాల ని సూచించారు. అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని, ప్రజల సమస్యలు, అభివృద్ధి ఫలాలే పని తనానికి కొలమానమని స్పష్టం చేశారు.

- ప్రజలు, ప్రభుత్వానికి వారధులు మీరే..
- నిర్లక్ష్యాన్ని ప్రదర్శించే అధికారులను ఉపేక్షించం
- అమల్లో ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయండి
- ఇరిగేషన్, పంచాయతీరాజ్ పనులు కీలకం
- ప్రాజెక్టులు, నిధుల వివరాలపై మరింత సమాచారమివ్వాలి..
- ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి సమీక్షలో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి
- జిల్లాల వారీగా సుదీర్ఘంగా చర్చించిన పొంగులేటి

జాతరను విజయవంతం చేద్దాం..

మేడారం జాతరను సమష్టిగా విజయవంతం చేద్దామని మంత్రి సీతక్క కోరారు. జాతర కోసం ప్రభుత్వం రూ.105కోట్లు కేటాయించిందని

మిగతా 7వ పేజీలో..

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

అభివృద్ధి సమావేశం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్‌గా మారింది. బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల మధ్య జరిగిన సంభాషణ సమావేశాన్ని వేడెక్కించింది. కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి సమావేశంలో పాల్గొనడం, కమలాపూర్‌లో కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ, ప్రొటోకాల్ అంశాలు రగడకు కారణమయ్యాయి. జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనకు ప్రొటోకాల్‌ను ఇవ్వడం లేదని, తన నియోజకవర్గంలో కూడా అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఎమ్మెల్యే కాని వారిని సమావేశంలో ఎలా ఉంటారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించినట్లు తెలిసింది. ఇదే క్రమంలో తనకు తెలియకుండా కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ జరిగిందంటూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చెప్పడంతో మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 7వ పేజీలో..

ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అధిక నిధులు

- మేడారం జాతరకు రూ.105కోట్లు
- ప్రజాభిప్రాయానికి అనుగుణంగా మాస్టర్‌ప్లాన్
- ప్రగతి భవన్ నిర్మాణానికి 8 నెలలు.. కాళోజీ కళాక్షేత్రానికి పదేళ్లా..?
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

7

ప్రశాంతంగా 'నవోదయ' ప్రవేశ పరీక్ష



జనగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తనిఖీ చేస్తున్న డీఈవో కె.రాము

జనగామ కల్చరల్, జనవరి 20: నవోదయ గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. నవోదయ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు గాను జిల్లా వ్యాప్తంగా శనివారం మూడు కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. మొత్తం 674 మంది విద్యార్థులకు గాను 479 మంది (71.07 శాతం) హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 266 మందికి గాను 181 మంది హాజరు కాగా, స్టేషన్‌ఘన్‌పూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 197 మందికి 116 మంది, కొడకండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 211 మందికి 182 మంది హాజరయ్యారు. కాగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేద్రాన్ని డీఈవో కె.రాము సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఓటరు నమోదును పరిశీలించిన ఆర్డీవో



తిమ్మంపేటలో పోలింగ్ కేంద్రంలో సూచనలు చేస్తున్న ఆర్డీవో వాసం రాంమూర్తి

జఫర్‌గఢ్, జనవరి 20: ఈనెల 20, 21వ తేదీల్లో ఎన్ని కల సంఘం చేపట్టిన స్పెష ల్ డ్రైవ్‌లో భాగంగా మొదటి రోజు శనివారం ఆయా పోలిం గ్ కేంద్రాలను స్టేషన్‌ఘన్‌పూ ర్ ఆర్డీవో వాసం రాంమూర్తి పరిశీలించారు. మండలంలోని తిమ్మంపేట, తీగారం కేంద్రా లలో ఓటరు నమోదు ప్రక్రి యను, జాబితాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ఈనెల 6న వెల్లడిం చిన ఓటరు ముసాయిదాను సరి చూసుకోవాలని బీఎల్‌వోలు, సూపర్‌వైజర్‌లకు సూచించారు. జాబితాలో చనిపోయిన వారి పేర్లు ఉంటే నోటీసులు జారీ చేసి తొల గించాలన్నారు. ఒకరికి రెండు ఓట్లు ఉంటే విచారణ జరిపి తీసివేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఫారం -6 ద్వారా నూతన ఓటరుగా పేర్లు నమో దు చేసుకోవాలని, అభ్యంతరాలు ఉంటే ఫారం -7లో సూచించాలని ఓటర్లకు సూ చించారు. ఏమైనా సందేహాలు ఉంటే పోలింగ్ కేంద్రాలకు వెళ్లి బీఎల్‌వోల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ఆయన వెంట తహసి ల్దార్ అంబటి అంజనేయులు, ఆర్ఐ అనిల్‌కుమార్, బీఎల్‌వోలు ఉన్నారు. కాగా, శనివారం మండలంలోని 19 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించినట్లు తహసిల్దార్ అంజనేయులు తెలిపారు.

నేడు పెంబర్తికి కేంద్ర మంత్రి ఆర్‌కే సింగ్

జనగామ టౌన్, జనవరి 20: కేంద్ర మంత్రి ఆర్‌కే.సింగ్ ఆది వారం జనగామ మండలంలోని పెంబర్తి గ్రామానికి వస్తున్నారు. గ్రామంలో జరిగే వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమంలో ఆయన పా ల్గొంటారు. ఉదయం 9 గంటలకు యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న అనంతరం 10:30 గంటలకు పెంబర్తికి వస్తారు. వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమం అనంతరం ఆయన శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బయల్దేరుతారు.

WANTED
DHOBI, P.E.T. &
TUETORS (M/F)
Cont: 9912187410

ఆయ కావలెను
హన్మకొండలోని ప్రైవేట్ పాఠశాలలో పనిచేయుటకు ఆయ కావలెను.
జీతంతో పాటు ఉచిత వసతి సౌకర్యం ఇవ్వబడును.
ప్రదీప్ హైస్కూల్
కాపువాడ, హనుమకొండ.
9849188181

MOTHER TERESA PHARMACY COLLEGE
Kothuru(V), SATHUPALLY(Md), Khammam District., Telangana State
ESTD-2009 Ph.: 9505518234
STAFF RECRUITMENT
Applications along with bio-data, Xerox of all certificates & passport size photo are invited from candidates for PRINCIPAL and the following position's.

Departments	Positions
Pharmaceutics, Pharma chemistry, Pharmaceutical Analysis, Pharmacology. Pharmacognacy	Professors / Assoc.Prof/ Asst.Prof

Applications may send on or before 31.01.2024 to hr@mistech.ac.in
Qualifications and Pay Scale are as per PCI Norms.
Mtpc/Advt/2024, dt.21.01.2024 Secretary & Correspondent

WANTED
PRINCIPAL & FACULTY
Faculty for P.G. Courses: M.A (English), M. Sc (Maths), M.Com., M.S.W
Faculty for U.G. Courses:
Maths, Physics, Chemistry, Data Structure, Geology, Botany, Zoology,Computers, Food & Nurician, Quality Control, Commerce, English, Sanskrit, Telugu and Competetive Examination Faculty
also Wanted PRINCIPAL, Admn. Officer and Accountant
Attend Walk Interview along with Original Certificates on 21st January 2024. (Between 10.00am to 5.00 pm)
GOUTHAM DEGREE & PG COLLEGE
Affiliated to Kakatiya University
Website: gouthamcollegeswgl.com, Email: gouthamdegreecollegehnk@gmail.com
H. No. 55-1-197 (New) Bheemaram, (Beside SVS Institutions) Hanumakonda.
WANTED Mandal wise PRO'S
Ph: 9963591118, 6309591118

MOTHER TERESA
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
AUTONOMOUS
SATHUPALLY, Khammam District., Telangana State
ESTD-2001 www.mistech.ac.in Ph.: 9505518234
STAFF RECRUITMENT
Applications along with bio-data, Xerox of all certificates & passport size photo are invited from candidates for PRINCIPAL and the following position's.

Department	Positions
CSE & CSE(AI&ML)	Professors / Assoc. Prof/Asst.Prof
MBA	Professors/Assoc. Prof/ Asst.Prof
ECE	Assoc.Prof/Asst. Prof
Mathematics / Physics / chemistry / English	Asst. Prof with NET Qualification

Applications may send on or before 31.01.2024 to hr@mistech.ac.in
Qualifications and Pay Scale are as per AICTE Norms.
Mist/Advt/2024, dt.21.01.2024 Secretary & Correspondent

పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలి

- కార్యకర్తలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పిలుపు



పాలకుర్తిలో మాట్లాడుతున్న దయాకర్‌రావు

పాలకుర్తి, జనవరి 20 : వచ్చే పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయలంలో ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే విద్యా కమిటీ, గ్రాడ్యుయేట్ ఎన్ని కల్లో విద్యావంతులకు అవగాహన కల్పించి ఓటరు నమోదు చేసే విధంగా పని చేయాలని కోరారు. అదువిధంగా వరంగల్ పార్లమెంట్ సభ్యుడిని గెలుపించుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ఇప్పుడే తొందర పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 22న మండలం లోని వల్మిడిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించే కార్య క్రమంలో పాల్గొంటానని తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు నవీన్, స ర్పంచ్ వీరమనేని యాకాంతరావు, బొబ్బాల అశోక్‌రెడ్డి, ముస్కు రాంబాబు, మాచెర్ల ఎల్లయ్య, బుర్క కుమారస్వామి, పాపారావు, చెరుపల్లి విజయ్‌కుమార్, గణేష్ పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ కల్చరల్, జనవరి 20: జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బా లుర గురుకుల పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.కుమారస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 నుం చి 8వ తరగతి వరకు ఈ నెల 18 నుంచి అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు ఆయన పే ర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో 60 మైనారిటీ సీ ట్లు, 6వ తరగతిలో 29 సీట్లు, 7వ తరగతిలో 26 సీట్లు, 8వ తరగతిలో 14 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో టీఎంఆర్ఈఐఎస్ తెలంగాణ డాట్ సీజీజీ డాట్ గవ్ డాట్ ఇన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.



జోరుగా.. హుషారుగా..

- ఆకట్టుకున్న ఈవెంట్లు
- ఆలోచింపచేస్తున్న ఎగ్జిబిట్లు
- వివిధ అంశాలపై వర్క్‌షాపులు
- ప్రముఖుల ప్రసంగాలు
- సందడిగా రెండో రోజు టెక్నోజియాన్
- ఆవిష్కృతమైన మినీ భారతం

వివరాలు 7లో..

వరంగల్ నిట్ కళాశాలలో రెండోరోజు శనివారం టెక్నోజియాన్ (సాంకేతిక ఉత్సవం)-2024 జోరుగా హుషారుగా సాగింది. శుక్రవారం నిర్వహించిన ఈవెంట్లు రెండోరోజు కూడా కొనసాగాయి. వివిధ అంశాలకు సంబంధించి రూపొందించిన సుమారు మరో 40 కొత్త ఈవెంట్లు శనివారం జరిగాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నిట్ కళాశాలలకు చెందిన విద్యార్థులు రూపకల్పన చేసిన ఈ ఈవెంట్లు సరికొత్త సాంకేతికతలను ఆవిష్కరించాయి. ఒక్కో ఈవెంట్ ఒక్కో ప్రత్యేకతను చాటాయి. సాంకేతిక ప్రపంచంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న నూతన పోకడలను దృష్టిలో ఉంచుకొని వాటికి అనుగుణంగా వీటిని రూపొందించారు. దైనందిన జీవితంలో ప్రజల అవసరాలు, భవిష్యత్తులో ఎదురయ్యే నూతన సవాళ్లను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ ఈవెంట్లలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ ప్రతిభాపాఠవాలను చాటుకున్నారు.

- హనుమకొండ (ఆంధ్రజ్యోతి)/ కాజీపేట

ఇదెక్కడి పాలన!



కొడకండ్ల రిజిస్ట్రేషన్ కార్యాలయం

- ఒక్కో పనికి ఒక్కో జిల్లాకు పరుగులు
- కొత్త జిల్లాల ఏర్పాటు నుంచి గందరగోళం
- ఉనికి కోల్పోతున్న కొడకండ్ల
- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు

కొడకండ్ల జనవరి 20: ఒకప్పుడు తాలుకాగా అల రారిన కొడకండ్ల క్రమంగా తన ఉనికిని కోల్పోతోంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తాలూకా నుంచి మండలంగా మారింది. తెలంగాణ సాకారమయ్యాక ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనా సౌలభ్యం కోసమని జిల్లా లను పునర్విభజించారు. ఈ క్రమంలో మహబూబా బాద్‌ను జిల్లా చేయాలంటే తొర్రూరును డివిజన్‌గా చే యాల్సివచ్చింది. అయినప్పటికీ దానికి జనాభా సరిపోక పోవడంతో కొడకండ్ల మండలాన్ని తొర్రూరు డివిజన్‌లో కలపడానికి కొంతమంది రాజకీయ నాయకులు ప్రయ త్నించగా మండల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా జనగామను జిల్లా చేస్తే అందులో కలుస్తాం.. లేదంటే వరంగల్ జిల్లాలోనే కొనసాగుతామని ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేశారు. దాంతో మధ్యే మార్గంగా కొడకండ్ల మండలాన్ని విడగొట్టి పెదవంగరను మరో మండలం చేసి తొర్రూరును డివిజన్‌గా, మహబూ బాబాద్‌ను జిల్లాగా చేసి వారి పంతం నెగ్గించుకున్నారు.

కొత్త కష్టాలు..

ప్రజలకు సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతో జిల్లాలను పునర్విభజన చేశామని పాలకులు చెప్పు కుంటున్నా క్షేత్రస్థాయిలో దీనికి పూర్తి విరుద్ధంగా జరుగు తోంది. కొడకండ్ల మండల ప్రజలు తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం కాని పనులకు రెవెన్యూ డివిజన్ అయిన స్టేషన్‌ఘన్‌పూర్‌కు వెళ్లాల్సివస్తోంది. అంతకుముందు దేవరుప్పుల, గుండాల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల వ్యవసాయ భూములు, ఇండ్లు, తదితర రిజిస్ట్రేషన్లు కొడకండ్లలో అయ్యేవి. కాని ఇప్పుడు కొడకండ్ల, పాలకుర్తి మండలాలు మాత్రమే కొడకండ్ల రిజిస్ట్రేషన్ కార్యాలయం లో అవుతున్నాయి. ఇక పోలీస్ శాఖ ఏసీపీ వర్ధన్నపేట పరిధిలో వరంగల్ జిల్లాలో ఉండగా, డీసీపీ జనగామ జిల్లాలో, కోర్టు కోసం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు కు వెళ్లాల్సి వస్తోంది. ఇలా అర్థంపర్థం లేకుండా జిల్లాల ను విభజించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలు ఆశిస్తున్నారు.



అన్నీ ఒకే చోటికి తేవాలి : మోడెంపెల్లి సోమన్న, బీజేపీ నాయకుడు


జిల్లాలను పునర్విభజిస్తే పాలనా యంత్రాంగం దగ్గరై ప్రజలకు పనులు సులువుగా అవుతాయనుకుంటే మరింత దూరమయ్యాయి. కొడకండ్ల మంలానికి రెవెన్యూ డివిజన్ జనగామ అయితే జిల్లా కేంద్రానికి పోయినప్పుడు రెవెన్యూ పనులు కూడా చేసుకోవ చ్చు కానీ స్టేషన్‌ఘన్‌పూర్ వెళ్ళాలంటే ఇబ్బంది అవుతోంది. ఇక కోర్టుకు వెళ్ళాలంటే మహబూబాబాద్ జిల్లా తొర్రూరుకు వెళ్ళాలి. అందువల్ల కొడకండ్ల మండలానికి సంబంధించి కోర్టుతో పాటు రెవెన్యూ డివిజన్‌ను జనగామకు మార్చాలి.

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

అన్ని రంగాల్లో సాంకేతికతే కీలకం

- సవాళ్లను అధిగమిస్తేనే విజయం
- టెక్నోజియాన్‌లో రెడ్ బస్ సీఈవో ప్రకాశ్ సంగం

హనుమకొండ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో సాంకేతికతే కీలకమని, ప్రస్తుత ప్రపంచంలో సాంకేతిక సాయం లేకుండా ముందుకు వెళ్లలేమని రెడ్‌బస్ సీఈవో ప్రకాశ్ సంగం అన్నారు. వరంగల్ నిట్‌లో టెక్నోజియాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన అతిథి ప్రసంగం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిట్ క్యాంపస్‌లోని అంబేధ్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రకాశ్ సంగం

ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ.. ముఖ్యంగా వ్యాపార రంగంలో సాంకేతికత కీలకభూమిక పోషిస్తుందన్నారు. సాంకేతికత జీవితాలను ఎలా మారుస్తుందో ఇంజనీర్లు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రతీ రంగంలో సవాళ్లు, సమస్యలు ఉంటాయని, వాటిని అర్థం చేసుకొని పరిష్కరించుకుంటూ వెళ్లడంతోనే విజయం సాధ్యం అవుతుందన్నారు. రెడ్ బస్ మార్కెట్‌లో పోటీని ఎలా ఎదుర్కొన్నది, వాటిని ఎలా అధిగమించింది సోదాహరణగా ఆయన వివరించారు. పట్టుదల, కృషి, నిబద్ధత, నిజాయితీలే ప్రతీ మనిషి విజయ శిఖరాలను అందుకోవడానికి నిచ్చెనమెట్లలాగా ఉపయోగపడతాయన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తరగతి గదిలో తాము నేర్చుకున్నదే కాకుండా క్షేత్రస్థాయిలో దానిని ఆచరణాత్మకం చేయాలని అన్నారు. అప్పుడే మనం నేర్చుకున్న జ్ఞానానికి సార్థకత లభిస్తుందన్నారు. రెడ్ బస్ సీఈవోగా తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.





















సాంకేతిక విజ్ఞానదాయిని
టెక్నోజియాన్

విద్యార్థుల మనోభావాలు

ప్రతిష్టాత్మకమైన వరంగల్ నిట్ కళాశాలలో నిర్వహిస్తున్న టెక్నోజియాన్ విజ్ఞానదాయకంగానూ, స్ఫూర్తిమంతంగానూ ఉందని ఇందులో పాల్గొంటున్న పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు. టెక్నోజియాన్‌లో పాల్గొనడం తమ అదృష్టంగా పేర్కొన్నారు. ఎన్నో కొత్త విషయాలను నేర్చుకుంటున్నామని చెప్పారు. తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించాలనుకునే ఇంజనీరింగ్ విద్యార్థులు ఇలాంటి టెక్నోఫెస్ట్‌లో తప్పకుండా పాల్గొనాలని అన్నారు. వారి మాటల్లోనే...



పాల్గొనడం ఇది మూడోసారి
మధురెడ్డి, బీటెక్ ఫైనల్ ఇయర్ (ట్రిపుల్ ఈ), గుంటూరు

వరంగల్ నిట్‌లో నిర్వహిస్తున్న టెక్నోజియాన్‌లో వరుసగా పాల్గొనడం ఇది మూడోసారి. హాజరైన ప్రతీసారి సాంకేతికంగా కొత్త విషయాలను నేర్చుకుంటున్నాను. సరికొత్తగా చోటుచేసుకుంటున్న సాంకేతిక ఆవిష్కరణలను అర్థం చేసుకోవడానికి, సాంకేతికంగా మన ఆలోచనలకు పదును పెట్టడానికి టెక్నోజియాన్ మంచి వేదిక.



కొత్త ఆలోచనలకు అంకురం టెక్నోజియాన్
దేవిశ్రీ, బీటెక్ ట్రిపుల్ ఈ, వైజాగ్

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు, వినూత్న సాంకేతిక ఆవిష్కరణలకు సమష్టిగా కృషి చేయడానికి టెక్నోజియాన్ ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. విద్యార్థుల్లో వైజ్ఞానిక జిజ్ఞాసను పెంపొందించేందుకు టెక్నోజియాన్‌ను మించిన వేదిక మరొకటి లేదు. ఈ ఈవెంట్ టీమ్ లీడర్‌గా తాను ఈ టెక్‌ఫెస్ట్‌లో పాల్గొంటున్నాను



కొత్త జ్ఞానానికి ద్వారం టెక్నోజియాన్
హర్ష, మెకానికల్ సెకండ్ ఇయర్, హైదరాబాద్

జ్ఞానాన్ని విస్తరింప చేసుకునేందుకు, నలుగురితో కలిసి పనిచేసేందుకు, మనలోని భావాలను ఇతరులతో పంచుకునేందుకు టెక్నోజియాన్ ఎంతో ఉపయోగపడుతుంది. మొదట్లో నాకు స్టేజి ఫియర్ ఉండేది. టెక్నోజియాన్‌లో పాల్గొన్న తర్వాత అది పోయింది. నాలో నాయకత్వ లక్షణాలు బలపడ్డాయి. టెక్నోజియాన్ నిర్వహణ బాగుంది. ఏర్పాట్లు బాగా చేశారు.

\- సుబేదారి

జోరుగా.. హుషారుగా...

సందడిగా రెండో రోజు టెక్నోజియాన్

హనుమకొండ(ఆంధ్రజ్యోతి)/కాజీపేట, జనవరి 20: టెక్నోజియాన్‌లో భాగంగా నిట్ క్యాంపస్‌లో ప్రదర్శనగా పెట్టిన పలు సాంకేతిక ఎగ్జిబిట్లు విద్యార్థును విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ హాళ్లలో, క్యాంపస్ ఆవరణలో వీటిని నిర్వహించారు. నిట్ విద్యార్థులతో పాటు నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు స్వయంగా రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్లు సైతం టెక్నోజియాన్‌లో సందర్శనార్థం పెట్టారు. టెక్నోజియాన్ అంటే ఉన్నత సాంకేతిక విద్యా సంస్థల విద్యార్థులకే పరిమితం చేయకుండా పాఠశాల స్థాయిలో సైన్స్ పట్ల ఆసక్తి కలిగిన ఔత్సాహిక విద్యార్థులను సైతం ప్రోత్సహించే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేశారు. నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు టెక్నోజియాన్‌లోని ఈవెంట్లు, ఎగ్జిబిట్లను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీనితో నిట్ క్యాంపస్ విద్యార్థులతో సందడిగా మారింది. అడుగడుగునా సాంకేతిక సౌరభాలు గుబాళించాయి. ఉదయం 9 గంటల నుంచే టెక్నోజియాన్ కార్యక్రమాలు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగాయి.

వర్క్‌షాపులు

ఒకపక్క ఈవెంట్ల నిర్వహణతో పాటు మరోపక్క వివిధ అంశాలపై వర్క్‌షాపులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో వైజ్ఞానిక ప్రసంగాలు కూడా కొనసాగాయి. ఎలక్ట్రికల్ వెహికిల్ మోడలింగ్, సిమ్యులేషన్‌పై వర్క్‌షాపును ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇద్దరు ప్రొఫెసర్లు నిర్వహించారు. వీరు మ్యాట్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి సిమ్యులేషన్ ద్వారా ఎలక్ట్రికల్ వాహనాన్ని ఎలా రూపొందించాలో విద్యార్థులకు ప్రదర్శన రూపకంగా వివరించారు. దీనితో పాటు రాపిడ్ ప్రోటోటైపింగ్, 3డి ప్రింటింగ్‌పై నిర్వహించిన మరో వర్క్‌షాపు కూడా విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నది. మెకానికల్ ఇంజనీరింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాపులో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్యాప్చర్ ఎక్స్ అనే సైబర్ భద్రతపై ప్రాథమిక అవగాహనకు శిక్షణనిచ్చే మరో వర్క్‌షాపు కూడా ఈ టెక్నోజియాన్‌కే హైలైట్. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సొసైటీ ఈ వర్క్‌షాపును సమన్వయం చేసింది.

వైజ్ఞానిక ప్రసంగం

రెడ్‌బస్ జర్నీపై రెడ్‌బస్ సీఈవో ప్రకాశ్ సంగం ఇచ్చిన అతిథి ఉపన్యాసం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ ప్రసంగం విని చాలా మంది విద్యార్థులు స్ఫూర్తి పొందారు. రెడ్‌బస్ జర్నీ ప్రస్థానంలో ఎదురైన సవాళ్లు, ప్రతిఘటనలు, విజయాలపై ప్రకాశ్ సంగం సుదీర్ఘంగా ప్రసంగించారు. విద్యార్థులు ఆయనతో కలిసి ఫొటో దిగేందుకు ఉత్సాహం చూపారు. తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



పింగ్ పాంగ్ లాంచర్ ఈవెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు

రెండో రోజు ఈవెంట్లు

ఇన్‌సైట్ ఎక్స్, క్యాప్చర్ ఎక్స్, పరిష్కార్, ఆటో ఫ్రాగస్, వెహికిల్ డెమోన్‌స్ట్రేషన్, డిబగ్గింగ్ మానియా, ఇన్నోవేటివ్ స్పేయర్ ఎక్స్‌పో, విర్చువల్ వరల్డ్, ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్, కెమ్ ఈ కేస్, కెమ్ ఈ లిబ్రింత్, సైన్స్ ఎక్స్‌పో, కెమ్ ఫైర్, కెమ్ స్టోరీ, ఎక్స్‌పర్ట్ లెక్చర్, లేజర్ బేస్డ్ గేమ్, ఇన్నోవేటివ్ పెయింటింగ్, మ్యాథ్స్ అండ్ రేట్స్, ఆర్కాడీరియమ్, మైండ్ గ్రైండ్, మెటల్షన్, మెటా రష్, పేపర్ ప్రజంటేషన్, ఎలక్ట్రిక్ ఎక్స్‌పో, రెసిస్టెన్స్ రిలే రేస్, పీజో పవర్ ఆర్కేడ్ నిర్వహించారు. స్పాట్‌లైట్ ఈవెంట్ల విభాగంలో వీఆర్ క్రికెట్, ఎస్కేప్ రూమ్ 1, ఎస్కేప్ రూమ్ 2, ఆర్ బగ్గీ నిర్వహించారు. వీటితో పాటు స్టాడ్‌ప్రో, మ్యాట్‌ల్యాబ్ వినియోగించడం ద్వారా ఈవి స్టిమ్యులేషన్‌పై వర్క్‌షాపులు జరిగాయి. డాక్టర్ నిపట్లపల్లి నర్సమ్మ గెస్ట్ లెక్చర్ ఇచ్చారు.

నేడు విజేతల ఎంపిక

వరంగల్ నిట్‌లో జరుగుతున్న టెక్నోజియాన్‌లో భాగంగా చివరి రోజైన ఆదివారం ఈవెంట్లతో పాటు వర్క్‌షాపులు, గెస్ట్‌లెక్చర్లు కూడా ఉంటాయి. సాయంత్రం 6 గంటలకు ఆడిటోరియంలో ముగింపు కార్యక్రమం ఉంటుంది. ఇందులో టెక్నోజియాన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాల ప్రదానం ఉంటుంది.

త్రిడీ ప్రింటర్

బ్యాడ్జీలు, కీచైన్లను ముద్రించడానికి ఉపయోగించే ప్రింటర్ ఇది. స్కూల్ విద్యార్థుల బ్యాడ్జీలను కానీ, వివిధ కంపెనీల కీచైన్లు, ఇతరత్రా లోగోలను డిజైన్‌చేసి దానిని కంప్యూటర్‌కు అనుసంధానం చేయడం ద్వారా కొద్ది నిమిషాల్లోనే వాటిని ముద్రణలోకి తీసుకురావచ్చు. దీనివల్ల ఖర్చు తక్కువ. సమయం కూడా వృథాకాదు. త్రిడీ ప్రింటర్‌ను పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.



ఆర్టిమేనియా



ఇది నైపుణ్యంతో రోబోలను నిర్దేశిత గమ్యస్థానం వరకు నడిపే ఈవెంట్. ఇందులో పాల్గొనే వారు తమ రోబోలతో పాల్గొనాల్సి ఉంటుంది. రోబోలు నడిపే మార్గంలో అనేక అడ్డంకులు ఉంటాయి. వాటిని అధిగమిస్తూ నిర్దేశిత గమ్యానికి రోబోలను ఎవరైతే విజయవంతంగా నడిపిస్తారో వారే విజేతలు.

పోటా పోటీగా ఈవెంట్లు

- వినూత్న రీతిలో నిర్వహణ
- ఉత్సాహంగా పాల్గొంటున్న విద్యార్థులు

హనుమకొండ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నిట్‌లో నిర్వహిస్తున్న టెక్నోజియాన్‌లో భాగంగా ప్రదర్శిస్తున్న పలు ఈవెంట్లు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. విద్యార్థులు ఈవెంట్లలో పోటాపోటీగా పాల్గొంటున్నారు. విజేతలుగా నిలవడానికి శ్రమిస్తున్నారు. ఈవెంట్లలో మచ్చుకు కొన్ని...

ఈపీవీ రేసింగ్



టెక్నోజియాన్‌లోని రెండు అక్షరాలు టిజెడ్‌తో ఒక డిజైన్‌ను రూపొందించారు. ఈ డిజైన్‌లో గీతలను తాకకుండా రోబో లను నడపాలి. ఇలా ఎవరైతే నడుపుతా రో వారే విజేతలు. నగదు బహుమతిని అందచేస్తారు. ఈ ఈవెంట్‌లో 40మందికి పైగా విద్యార్థులు రోబోలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. రోబోలను చాకచక్యంగా నడపడమే ఈ ఈవెంట్ లక్ష్యం

ఆల్ టెర్రేయిన్ వాహనం



వరంగల్ నిట్‌లోని మెకానికల్ విద్యార్థులు స్వయంగా రూపొందించిన ఈ ఆల్ టేర్రేయిన్ వాహనం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కొండలు, గుట్టలు, ఇతర ఎత్తైన ఏ ప్రాం తంలోనైనా ఈ వాహనం నడవగలుగుతుంది. ఇటీవల నిర్వహించిన వాహనాల ప్రదర్శనలో దీనికి రూ.15వేల నగదు బహుమతి కూడా లభించింది. ప్రస్తుతం సింగిల్ సీటర్ వాహనాన్ని రూపొందించారు. దీనిని తయారు చేయడానికి రూ.10లక్షల వరకు ఖర్చయింది. ఇందులో ఉపయోగించిన విడిభాగాలన్నీ విద్యార్థులే స్వయంగా తయారు చేశారు.

పియోజ్ పవర్ ఆర్కాడ్



వరంగల్ నిట్‌లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సొసైటీ వారు ఈ పరికరాన్ని రూపొందించారు. వ్యక్తుల శక్తిని అంచనా వేయడానికి రూపొందించిన పరికరం ఇది. పీజోమెటీరియల్‌తో ప్యాడ్‌ను రూపొందించారు. దీనిపై సుత్తితో ఒక మనిషి కొడితే ఉత్పన్నమయ్యే శక్తిని పీజోమెటీరియల్ సర్క్యూట్ రికార్డు చేసి దానికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ స్క్రీన్‌పై ప్రదర్శిస్తుంది. మెకానికల్ ఎనర్జీని ఎలక్ట్రికల్ ఎనర్జీగా మార్చడమే ఈ పరికరం ముఖ్య ఉద్దేశ్యం.

పిక్సల్ నుంచి పోర్ట్రేయిట్‌లు



కంప్యూటరైజ్డ్ న్యూమెరికల్ కంట్రోలర్ మెషిన్ నిజమైన ఇమేజ్‌ను రూపొందించడమే ఈ ఈవెంట్ ముఖ్య ఉద్దేశం. సాధారణంగా ఒక వ్యక్తి చిత్రాన్ని పెన్సిల్‌తో లేదా రంగులతో చేయితో వేస్తాం. లేదా ఫోటో తీస్తాం. కానీ ఇక్కడ ఒక వ్యక్తి చిత్రాన్ని న్యూమెరికల్ కంట్రోలర్ మెషిన్ కంప్యూటర్ సహాయంతో నిజమైన ఇమేజ్‌గా కొద్ది సెకండ్లలో రూపొందిస్తుంది.



WANTED
★ Sri Balaji Medical Office నందు పని చేయుటకు జీఈ రిసెప్షనిస్ట్, డెలివరీ బాయ్స్ (జీతం 7,000/- నుండి 10,000/- వరకు) మెడికల్ రిప్రజెంటేటివ్ (జీతం 10,000/- నుండి 15,000/- వరకు)కావలెను సంప్ర॥ 9133224565
AJW-5818

WANTED
★ లగ్జరీ ఎంటర్‌ప్రైజెస్ ఫర్నిచర్ షాప్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్, సేల్స్ మార్కెటింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర॥ 9347881523, 0870-2454889
AJW-154690

కావలెను
★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208
AJW-154647

WANTED
★ పరకాలలోని మా ఇంట్లో ఇద్దరు పిల్లలను చూసుకుంటూ ఇంట్లో పనిచేసుకుంటూ ఇంట్లో ఉండే ఆయమ్మ కావలెను. ఉచిత భోజనం + వసతి సౌకర్యం కలదు. సంప్ర॥ 9849493190
AJW-13083

WANTED
★ ములుగు జిల్లా హెడ్‌క్వార్టర్ హోటల్‌లో పనిచేయుటకు Tea,Tiffin & Fast Food మాస్టర్ మరియు లాడ్జ్‌లో పని చేయుటకు వర్కర్స్ కావలెను భోజనం+వసతి. సెల్ : 9704353105, 8074911439
AJM:10562

గుమాస్తాలు కావలెను
★ ఫర్నిచర్ షాపులో పని చేయుటకు గుమాస్తాలు కావలెను. జీతం : 10,000/- సం॥ పద్మావతి ఫర్నిచర్, అండర్ బ్రిడ్జ్ రోడ్, శివనగర్, వరంగల్. Cell : 9248032526
AJW-177909

వార్డ్ బాయ్స్ & ఆయాలు కావలెను
★ వార్డ్ బాయ్స్ & ఆయాలు కావలెను. హన్మకొండ, భీమారం, నయీంనగర్, హాస్పిటల్స్‌లో పని చేయుటకు. సం.ప్ర. సెల్ : 7702686277, 9346988559
AJW-7084

WANTED
★ హన్మకొండలోని మాతృశ్రీ మహిళా డిగ్రీ కళాశాలలో పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్లు వెంటనే కావలెను. సంప్ర॥ 9949779018
AJW-177857

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్‌లోని ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు॥) కావలెను. జీతం : 13,000 - 16,000/-. సంప్ర॥ 9000463426
AJW-177916

WANTED
★ మా ఆఫీస్‌లో పనిచేయుటకు Computer Operators కావలెను (స్త్రీ/పు॥) Quali : Inter ఆపైన Address : Near Ambedkar Statue, Hanamkonda. Cont : 9849944273
AJW-177914

WANTED
★ శ్రీదేవి హాస్పిటల్‌లో పనిచేయుటకు Lady Duty డాక్టర్స్, ANM, GNM సిస్టర్స్, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్స్, ఫార్మసిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. # M.S. రెడ్డి కాంప్లెక్స్ వెనుక, విజయ టాకీస్, హన్మకొండ. సెల్ : 8185955888
AJW-3795

FREE COMPUTER COACHING
★ PGDCA, DTP, TALLY, PHYTON, UICT COMPUTER EDUCATION, Hanamkonda, Mulugu Road. Cont : 9966343485.
AJW-5819

SITUATION VACANT
★ Hnk NGO colony office లో పని చేయుటకు M/F స్టాఫ్, మరియు Part Time staff కావలెను. ఫోన్: 9848073605
AJH-01418

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ఇల్లు అమ్మబడును
★ వరంగల్ నుండి ఖమ్మం రోడ్ కంభంపేట్ గవర్నర్ క్రాస్ శేషాద్రి హిల్స్ 40 ఫీట్ల రోడ్ ఈస్ట్ ఫేసింగ్ E/F G+1 న్యూ కన్‌స్ట్రక్టెడ్ బిల్డింగ్ 4 B/R రెడీ to Occupy ఇల్లు అమ్మకం. సెల్ : 7036571599, 9666595369
AJW-27420

PLOT FOR SALE
★ HNK చైతన్యపురి కాలనీ, REC ముందు సిద్ధార్థ రెసిడెన్సీ 5th ఫ్లోర్‌లో 3 BHK E/F గల ఫ్లాట్ అమ్మబడును. Cell : 9949544618, 9618719999
AJW-13084

HOUSE FOR SALE
★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School ఎదురుగా 2 & 3 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27419

HOUSE FOR SALE
★ ములుగు రోడ్డు కాకతీయ కెనాల్ దగ్గరలో గణపతి టెంపుల్ దగ్గర G+1 తో గల Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27418

FLATS FOR SALE
★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్‌కి SPR School దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో 2 & 3 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27415

ల్యాండ్ అమ్మబడును
★ గీసుగొండ పోలీస్ స్టేషన్ గంగదేవిపల్లి పోవు దాంబర్ రోడ్‌కు 2వ బిట్ 30 ఫీట్ల రోడ్ ఆనుకొని ఉన్న 20 గుంటల భూమి అమ్మబడును. సంప్ర॥ 9908862995
AJW-177912

FLATS FOR SALE
★ 2 & 3 BHK Luxury Flats for Sale, Vikas Nagar Road No. 11. Loan Facility Available. Cont : 7382332244, 7799320832
AJW-177915

LAND FOR SALE
★ మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కాల్వపూసపల్లి గ్రామం వద్ద 22 ఎకరాల వ్యవసాయ పట్టా భూమి అమ్మబడును. మూడు బావులు, మూడు మోటార్లు కలవు. సంప్ర॥ 7093385039, 8106498079
AJW-177858

KUDA PLOTS FOR SALE
★ హన్మకొండ సిటీకి అతి దగ్గరలో త్వరలో నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. సంప్ర॥ టి. రవి, సెల్ : 9533398666
AJW-177917

INDEPENDENT HOUSE FOR SALE
★ Independent House, North Facing 2 BHK, 207 Sq. Yards, Bheemaram in Sadanand Goud Colony @ DVR Function Hall. Cont : 9704114760
AJW-2026/1

LAND FOR SALE
★ HNK - HYD హైవేకు ఘన్‌పూర్ స్టేషన్ 3½ కి.మీ. BT Road, 1.20 గుంటల వ్యవసాయ భూమి అమ్మబడును. చుట్టూ కంచె, బోరు మోటర్, Full Water ఉంది. ధర 35,00,000/- ఎకరానికి. పక్కా పట్టా భూమి, రైతు బంధు పడుతుంది. సంప్ర॥ 9346359654
AJW-

HOUSE FOR SALE
★ లగ్జరీ విల్లాస్ @ 99 లక్షలు, వరంగల్ హైవే ప్రక్కన, ఘన్‌పూర్ వద్ద, 75% లోన్, క్వాలిటీ కన్‌స్ట్రక్షన్ సంప్ర: Ph: 8499802567
AJH-1128

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో విజ్ఞానాలను క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా చెల్లింపబడిన/క్లెయిమ్‌లకు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సంగీత్ డ్యాన్స్ & కొరియోగ్రాఫర్
★ మీ బడ్జెట్‌లో సంగీత్, ప్రైవేట్ కార్పొరేట్ ఇవెంట్స్‌కు, కాలేజ్ & స్కూల్ వార్షికోత్సవాలకు సంగీత్, డ్యాన్స్ & కొరియోగ్రాఫర్స్ చేయబడును. సంప్ర॥ 7569701494, 8074408853
AJW-177861

CHANGE OF NAME
★ I, SRINIVAS PUJARI (Old Name), H.No.3-14, Gatlakaniparthy, Shayampet, Hanumakonda, T.S., have Changed my Name from SRINIVAS PUJARI to SRINIVAS POOJARI (New Name), S/o. SAMBAIAH POOJARI in all my Records.
AJW-177860

CHANGE OF NAME
★ I, LAYUK SULTHAN (Old Name), H.No. 1-2-159, Rahamath Nagar, Kazipet, Hanumakonda, T.S., have Changed my Name from LAYUK SULTHAN to LAYUK SULTHANA (New Name), W/o. MAHAMOOD ALI MOHAMMED in all my Records.
AJW-177860

CHANGE OF NAME
★ I, PADMAJA SISTA (Old Name), H.No. 2-2-160, Naimnagar, Hanumakonda, T.S., have Changed my Name from PADMAJA SISTA to PADMAJA PERI (New Name), W/o. PADMAKAR PERI in all my Records.
AJW-177860

CHANGE OF NAME
★ I, PAKALA SRINIVAS (Old Name), H.No. 1-1-1038, Siddarthenagar, Kazipet, Hanumakonda, T.S., have Changed my Name from PAKALA SRINIVAS to PAKHALA SRINIVAS (New Name), S/o. P. PULLAIAH in all my Records.
AJW-177913

మంచి వ్యాపారావకాశము
★ మోడి గ్రూప్‌కు చెందిన సుమారుగా 700 ప్రొడక్ట్స్ కలిగిన నిత్యావసర వస్తువులు మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా మీకు మంచి లాభాలు కలుగుతాయి. గత 27 సం॥లుగా ఇండియన్ డైరెక్ట్ సెల్లింగ్ అసోసియేషన్ అర్హత కలిగిన మొట్టమొదటి కంపెనీ. ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర॥ 7386961381, వరంగల్.
AJW-7083

LEASE / RENT
★ ఏషియన్ శ్రీదేవి మాల్ ప్రక్కన హన్మకొండలో మేయిన్ రోడ్‌కి సెకండ్ బిట్ 420 గ॥ స్థలములో Stilt+4 ఫ్లోర్స్ N/F హాస్పిటల్ బిల్డింగ్ కట్టించి కిరాయికి ఇవ్వబడును. ఆసక్తిగల డాక్టర్స్ సంప్ర॥ 9394599412
AJW-177907

LEASE
★ G+2 Building for Lease 6500 Sq.Ft. Total 800 Sq.Yards Near Gemini Talkies Suitable for Colleges, Institutions, Godowns. Cont : 7075798794, 9866425399.
AJW-3527

TO-LET
★ # 1-7-1589, శ్రీనివాసనగర్, HNK, కాళోజీ కళాక్షేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 2 BHK, 1st Floor, Rs.7,500/-. 24 గం॥ బోరు+మున్సిపల్ ట్యాప్ మరియు అన్ని వసతులతో కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9395561655
AJW-177859

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
8341725534
వరంగల్
9985406505
9985406150
జనగామ
9866431354
మహబూబాబాద్
9849814336
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అధిక నిధులు

- ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

హనుమకొండ సిటీ, జనవరి 20 : రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. బీఆర్‌ఎస్ హయాంలో ఆడంబరాలు, ఆర్భాటాలే తప్ప.. అభివృద్ధిని ఆచరణలో చూపలేదని విమర్శించారు. శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి అంశంపై హనుమకొండలోని కలెక్టరేట్‌లో సమీక్ష జరిపారు. సమీక్ష అనంతరం మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు తమ స్వార్థప్రయోజనాల నెరవేర్చుకునేందుకే పాలన సాగించారన్నారు. అంతేకానీ.. ప్రజలకు, నియోజకవర్గాలకు ఉపయుక్తమయ్యే అభివృద్ధిని సాధించలేదేని విమర్శించారు. ప్రతీ ప్రాజెక్టు ప్రకటన వెనుక స్వలాభం చూసుకున్నారని ఆరోపించారు. ఆ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో కానీ, ప్రజలకు ఉపయోగపడేలా మలచడంలో నిజాయితీగా వ్యవహరించలేదని మండిపడ్డారు. ప్రతీ శాఖలో ఇదేతీరు నెలకొందన్నారు. వీటన్నింటినీ కూలంకశంగా సమీక్షించినట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్రకటించిన ప్రాజెక్టుల వల్ల ప్రజలకు జరిగే మేలు, నిధుల వ్యయం, వాటి పూర్తి తదితర అంశాలను సమీక్షించి నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. ప్రజాపాలన ద్వారా సేకరించిన దరఖాస్తుల కంప్యూటీకరణ తదుపరి అమలు ప్రక్రియ ఉంటుందన్నారు.

ప్రజాభిప్రాయానికి అనుగుణంగా మాస్టర్ ప్లాన్

వరంగల్ నగరాభివృద్ధి కోసం ప్రజాభిప్రాయానికి అనుగుణమైన మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. బీఆర్‌ఎస్ నేతలు తమ స్వార్థ ప్రయోజనాలు, భూములకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించారని ఆరోపించారు. దీనిని ప్రక్షాళన చేసి సమగ్ర సవరణలతో నగరాభివృద్ధి, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆమోదయోగ్యమైన మాస్టర్‌ప్లాన్ తీసుకొస్తామన్నారు. ఇందుకు కొంత సమయం పడుతుందని చెప్పారు. నగరంలో త్వరలోనే రెండు పడక గదుల పంపకాన్ని చేపడతామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలం, రూ.5 లక్షలు అందచేస్తామన్నారు.

> మేడారం జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.105కోట్లు కేటాయించిందని మంత్రి సీతక్క వెల్లడించారు. తొలుత రూ.75 కోట్లు ప్రకటించామని, మరో రూ.30 కోట్లు కూడా జాతర నిర్వహణకు ఇవ్వనున్నట్లు చెప్పారు.
>
> **మేడారం జాతరకు రూ.105 కోట్లు**

కాళోజీ కళాక్షేత్రానికి పదేళ్లా..?

బీఆర్‌ఎస్ పాలన ఎంత స్వార్థరహితమో హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రమే నిదర్శనమని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ప్రగతిభవన్ 8నెలల్లో పూర్తయ్యిందని, కాళోజీ కళాక్షేత్రం మాత్రం పదేళ్లు గడిచినా పూర్తి కాలేదన్నారు. యుద్ధ ప్రాతిపదికన కళాక్షేత్రాన్ని తాము పూర్తి చేయనున్నట్లు చెప్పారు.

కాలువల అభివృద్ధికే మోక్షం లేదు..

ఇరిగేషన్ ప్రాజెక్టు పేరిట బీఆర్‌ఎస్ బీరాలు పలికిందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, పచ్చని తెలంగాణగా మారుస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు నీటి మూటలయ్యాయని దుయ్యబట్టారు. ఇరిగేషన్‌పరంగా తెలంగాణను ప్రపంచానికే రోల్ మోడల్‌గా నిలుపుతామని ప్రగల్భాలు పలికిన బీఆర్‌ఎస్.. కనీసం ప్రధాన కాలువలను అభివృద్ధి చేయలేదని విమర్శించారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు అస్తవ్యస్తంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇరిగేషన్ రంగంపై ప్రత్యేక దృష్టితో ఉందన్నారు. బీఆర్‌ఎస్‌లా కాకుండా పక్కా ప్రణాళికలతో ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వెల్లడించారు.

కబ్జారాయుళ్లను వదలం

ప్రభుత్వ భూములను దొడ్డిదారిన కాజేసిన బీఆర్‌ఎస్ నేతలను వదలమని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. కబ్జారాయుళ్లల ఎంతటి వారైనా సరే చర్యలు ఉంటాయన్నారు. అన్యాక్రాంతమైన భూములను జీవో 59 ద్వారా అర్హులైన పేదలకు అందచేస్తామన్నారు.

ప్రజలు పండబెట్టారు..

పులి వస్తోంది.. అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నకు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పులి వంద మీటింగ్‌లు పెట్టింది.. ఏం జరిగింది.. ప్రజలు పండబెట్టారంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను ప్రజలు తిరస్కరించిన సంగతి గుర్తించాలన్నారు. ఇక జనవరి నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించొద్దనే ప్రకటనలు చేస్తూ మాజీ మంత్రి కేటీఆర్ తెగ బాధపడుతున్నారని శ్రీనివాస్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చిన సంగతి, దానిని అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉందని సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందన్నారు.

ప్రజా పాలనకు అర్థం కాంగ్రెస్

ప్రజాపాలన అనే దానికి పరిపూర్ణ అర్థం కాంగ్రెస్ అని మంత్రి సురేఖ వెల్లడించారు. అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్ పాలనలోనే జరిగిందన్నారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్న సంతోషం ప్రజల్లో స్పష్టమవుతోందన్నారు. రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ఒక్కో నియోజకవర్గంలో అలవికాని విధంగా రూ.300 కోట్లకు పైగా అభివృద్ధి పనులంటూ ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ నిధుల విషయంలో కూడా బీఆర్‌ఎస్ అనాలోచితంగా వ్యవహరించిందన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో బిల్లులు లేక సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్న సంగతి కేటీఆర్ గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ అన్నారు. ఆయనకు సర్పంచ్‌ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, యశస్వినీరెడ్డి, మురళీనాయక్ పాల్గొన్నారు.

సర్కారు లక్ష్యాలు నెరవేర్చండి..

(5వ పేజీ తరువాయి)

గుర్తుచేశారు. అందరం సమష్టి కృషితో జాతర విజయవంతంగా పూర్తి చేద్దామన్నారు. రామప్ప, లక్నవరం సరస్సుల అనుసంధానం కోసం భూసేకరణ జరిగిందన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలన నిర్బంధంలో సాగిందని, ఉద్యోగులు ఒత్తిడికి గురయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరి సంక్షేమాన్ని కోరేదని, స్వేచ్ఛగా ప్రజలకు సేవలు అందించండని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలని, నిర్లక్ష్యం ప్రదర్శించవద్దన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ఇందులో ఎలాంటి వివక్షకు తావులేదన్నారు. బీఆర్‌ఎస్ స్వార్థపాలన ముగిసిందని, ప్రజలు కోరుకున్న ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అభివృద్ధి ఫలాలను ఆచరణలో చూపాలని కోరారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వరంగల్ మహానగరాభివృద్ధి కోసం జీడబ్ల్యూఎంసీకి అధిక నిధులు కేటాయించాలని కోరారు. పశ్చిమలో కబ్జాకు గురైన చెరువులు, కుంటల పరిరక్షణ జరగాలన్నారు. అధికారులు ఈ మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికి భయపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. మడికొండ డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. డంపింగ్ యార్డులో పొగ కారణంగా పలు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. విలీన గ్రామాల్లో సమస్యలు నెలకొన్నాయని, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల సేవలు మెరుగ్గా అందించాలని సూచించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని మూడు డివిజన్లు పరకాల నియోజకవర్గంలో ఉన్నాయని వీటి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. నిధులు కేటాయించాలని కోరారు.

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

(5వ పేజీ తరువాయి)

ఫైర్ అయ్యారు. ఎవరిని పిలవాలో.. ఎవరిని వద్దనాలో.. తమకు తెలుసని.. ఇదేం మీ ప్రభుత్వం కాదంటూ మంత్రి పొన్నం ఫైర్ అయినట్లు తెలిసింది. అంతలోనే మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పందిస్తూ కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ విషయంలో అధికారుల తీరుపై విచారణ జరిపిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి చెప్పినట్లు తెలిసింది. అంతటితో పరిస్థితి సద్దుమణిగింది.

సమీక్షకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీల దూరం

హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు డాక్టరు బండా ప్రకాశ్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, ఎంపీ పసునూరి దయాకర్‌లకు సమాచారం లేనట్లు తెలిసింది. ఈ విషయమై వారు అధికారుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

అభివృద్ధి పనులపై నజర్

- వివిధ ప్రాంతాలను సందర్శించిన మంత్రి పొంగులేటి

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), జనవరి 20: వరంగల్ నగర పర్యటనకు శనివారం వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నగరాభివృద్ధి ప్రణాళికలు, పనులను పరిశీలించారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని పెద్దపెండ్యాల కరుణాపురం జంక్షన్ వద్ద మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు తదితరులు స్వాగతించారు. అనంతరం కరుణాపురం వద్ద జంక్షన్ నిర్మాణం, స్వాగత తోరణం, రింగ్ రోడ్డు బ్రిడ్జి మీదుగా హైదరాబాద్-హనుమకొండ జాతీయ రహదారికి అనుసంధానంగా ఫ్లైఓవర్ నిర్మాణం అంశాలను శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్ నుంచి వరంగల్‌కువెళ్లే రోడ్డు మార్గం సరిగ్గా లేదని ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయం మేరకు మంత్రులు సందర్శించారు. సంబంధించిన మ్యాప్‌ను మంత్రులకు వివరించారు. అనంతరం రోడ్డు మార్గం లోపాలను సమగ్ర వివరాలతో నివేదికను సిద్ధం చేయాలని హైవే అథారిటీ, కుడా అధికారులను మంత్రి ఆదేశించారు. వరంగల్‌కు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం ఉండే విధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టరేట్‌లో సమీక్ష జరిపారు. అక్కడి నుంచి సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.



హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నిర్మాణాలను మంత్రులకు వివరిస్తున్న గృహ నిర్మాణ మండలి, రామ్‌కీ ఇన్‌ఫ్రా అధికారులు

అనంతరం వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలోని రాంకీ గేటెడ్ కమ్యూనిటీలో రాంకీ నిర్మించి తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలికి అప్పగించిన అల్పాదాయ వర్గాల 102 గృహాల సముదాయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ నిర్మాణాల వివరాలను తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలి ఈఈ రాధాకృష్ణ (హైదరాబాద్), రాంకీ ఇన్‌ఫ్రా ఏజీఎం అనిల్‌లు మంత్రులు శ్రీనివాసరెడ్డి, సురేఖలకు వివరించారు. నిర్మాణాలను నాణ్యతతో సత్వరం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

తెలంగాణలో ప్రజల ప్రభుత్వం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



డీసీసీ కార్యాలయంలో మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

జనగామ టౌన్, జనవరి 20: తెలంగాణలో రాచరిక పాలన పోయి ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రజల కోసమే పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం వరంగల్‌లో ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు ఆయన మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో జనగామలోని డీసీసీ కార్యాలయానికి వచ్చి అల్పాహారం తీసుకున్నారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశాక తొలిసారిగా జనగామకు వచ్చిన మంత్రులు శ్రీనివాస్, సురేఖకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాంనాయక్ పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు పనిచేయాలని సూచించారు.

జాతరకు నిధులు కేటాయించాలి

మహిమాన్వితం మన్‌షాన్‌పల్లి సమ్మక్క, సారలమ్మ జాతర ● నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని వైనం

బచ్చన్నపేట, జనవరి 20: కోరిన వరాలిచ్చే దైవంగా ప్రసిద్ధిగాంచిన మన్‌షాన్‌పల్లి సమ్మక్క-సారలమ్మ జాతరకు ప్రభుత్వమే ఏర్పాట్లు చేయాలనే డిమాండ్ వెల్లువెత్తుతోంది. బచ్చన్నపేట మండలంలోని మన్‌షాన్‌పల్లి గ్రామ శివారులో 425 ఎకరాలలో విస్తరించి ఉన్న అటవీ ప్రాంతంలోని గుబ్బడి గుట్టపై వెలిసిన సమ్మక్క, సారలమ్మ జాతరకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పర్చాలని గ్రామస్థులతో పాటు, భక్తజనం ఎప్పటినుంచో కోరుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదనే విమర్శలున్నాయి. కొన్ని దశాబ్దాలుగా ఈ జాతర సాగుతోంది. ఈ యేడాది ఫిబ్రవరిలో మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరతో పాటే నిర్వహించేందుకు జీపీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆలయ చరిత్ర..

ఈ గ్రామానికి చెందిన 18 మంది తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో సమ్మక్క, సారలమ్మల చరిత్రపై పలు ప్రదర్శనలు ఇచ్చేవారని, కాలక్రమేణా వారిలో కొందరిని అమ్మవార్లు ఆవహించారని పూర్వీకులు చెబుతున్నారు. దీంతో మేడారంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద నుంచి మట్టిని తీసుకువచ్చి ఇక్కడ గద్దెలు నిర్మించినట్టు వివరించారు. అప్పటి నుంచి రెండేళ్లకోసారి మేడారంలో మాదిరిగా ఇక్కడ కూడా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అమ్మవారిని దర్శించుకుంటే భక్తుల కోర్కెలు నెరవేరుతాయనే ప్రచారం ఉంది.

భక్తుల రాక..

మన్‌షాన్‌పల్లితో పాటు నాగపురి, శభాష్‌గూడెం, సాల్వాపూర్, లింగంపల్లి, కొన్నె, దబకుంటపల్లి, పడమటికేశ్వాపూర్ తదితర గ్రామాల నుంచి భక్తులు తరలివస్తుంటారని, వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని నిర్వాహకులు చెబుతున్నారు. అదేవిధంగా ఇక్కడే పూర్వకాలం నుంచి లక్ష్మీనర్సింహస్వామి విగ్రహం పూజలందుకోవడం గమనార్హం. కాగా, వచ్చే ఫిబ్రవరి 21 నుంచి 24 తేదీ వరకు ఈ జాతర సాగుతుంది. మేడారం మాదిరిగానే 21న సారలమ్మ, 22న సమ్మక్క గద్దెకు వస్తారు. 23న మొక్కులు చెల్లింపులు, 24న దేవతలు తిరిగి వనఃప్రవేశం చేస్తారు. భక్తుల సంఖ్య ఏటా పెరుగుతోందని నిర్వాహకులు చెబుతున్నారు.



మన్‌షాన్‌పల్లి గుబ్బడి గుట్టపై సమ్మక్క సారలమ్మ గద్దెలు (ఫైల్)

ప్రభుత్వం దృష్టి సారించాలి..

పంజాల శ్రీధర్‌గౌడ్, మన్‌షాన్‌పల్లి



మేడారంను తలపించేలా వందలాది ఎకరాల్లో.. అటవీ ప్రాంతంలో వెలిసిన సమ్మక్క-సారలమ్మ జాతరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి. గతంలో ఈ విషయమై ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రం ఇచ్చాం. గ్రామ పంచాయతీ చిన్నది కావటంతో నిధుల కొరత ఉంటుంది. నిర్వాహకులు చందాలు వేసుకుని కార్యక్రమాన్ని కొనసాగించే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించాలి.

గుడివరకు బీటీ రోడ్డు వేయాలి..

గీస సందీప్, మన్‌షాన్‌పల్లి



ప్రభుత్వం నిధులు విడుదల చేసి అభివృద్ధి పరిస్తే మహాజాతరగా మారుతుంది. ఇక్కడ వసతులు లేకపోవటం మూలంగా భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతానికి వచ్చే ప్రజలు ఇక్కడి పరిసరాలను చూసి మైమరిచిపోతుంటారు. గుట్టపైకి చేరుకున్న వారికి ఔషధ మొక్కల సుగంధ వాసనలు వెదజల్లుతాయి. గ్రామం నుంచి గుడి వరకు బీటీ రోడ్డు వేయాలి.

చెరువులు నింపి రైతులకు సాగు నీరందించాలి

ఉమ్మడి జిల్లా సమీక్షలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): జనగామ నియోజకవర్గం లోని చెరువులను వెంటనే నింపి యాసంగి పంటలకు నీరందించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. గత ఏడాది జనగామ నియోజకవర్గంలో చెరువుల కింద వేలాది ఎకరాల్లో పంటలు సాగయ్యాయని, ఈ సీజన్‌లో చెరుల్లో నీళ్లలేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. గత ఏడాది జనగామ నియోజకవర్గంలోని 249 చెరువులకు గాను 159 చెరువులు నింపి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించా మని, ఈ సంవత్సరం 249 చెరువులకు గాను కేవలం 5 చెరువులను మాత్రమే ఈ ప్రభుత్వం నింపిందని అన్నారు. ఇప్పటికీ ఎంత ఆయకట్టుకు నీరందిస్తారనే సమాచారం ప్రభుత్వం వద్ద లేదన్నారు. జనగామ నియోజకవర్గంలోని బొమ్మకూరు, లద్నూరు, తపాస్‌పల్లి రిజర్వాయర్లతో పాటు ఆయకట్టు చెరువులన్నీ నింపితే రైతులకు సరిపడా నీరు అందుతుందన్నారు. అదే సందర్భంలో ప్రొటోకాల్ పాటించేలా చూడాలని ఆయన మంత్రులను కోరారు.

కొన్నెలో దుర్గామాతకు బోనాలు

బచ్చన్నపేట, జనవరి 20: మండలంలోని కొన్నె గ్రామంలో రెండు రోజుల పాటు కొనసాగనున్న దుర్గామాత ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రామదేవతలకు బోనాలు సమర్పించి సాయంత్రం దుర్గామాతకు దుబ్బులవాళ్లు పట్నాలు వేశారు. సాయంత్రం అమ్మవారి కల్యాణ వేడుకలు ప్రారంభించారు. ఆదివారం తెల్లవారుజాము వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని సర్పంచ్ వెంకట్‌గౌడ్ తెలిపారు.

'మారాలి బహుజన పాట' షూటింగ్

జనగామ టౌన్, జనవరి 20: కల్చరల్ క్రియేటివ్ జనగామ యూట్యూబ్ చానల్ ఆధ్వర్యంలో జేఏస్‌కే ట్యూన్స్ అధినేత, సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ రచించిన 'మారాలి బహుజన పాట' అనే వీడియో సాంగ్ షూటింగ్ శనివారం జనగామలో తీశారు. బహుజనుల ఐక్యతను చాటుతూ 4 నిమిషాల నిడివి గల ఈ పాటను సాయికిరణ్ స్వరపరచగా గాయిని మాడ్గుల నిరోషా గానం చేశారు. ఇందుకు గానూ జనగామలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట వీడియో షూటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ, నేనావత్ దశరథ్‌నాయక్, లక్ష్మీప్రసన్న, గుడికందుల కృష్ణ, నిరోషా, సోమేశ్వరాచారి, సోమనర్సింహాచారి, ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికలకు సిద్ధం కావాలి

● కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ తీన్మార్ మల్లన్న

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 20: ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పరిధిలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ పర్యటనకు వెళ్లుతున్న క్రమంలో డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతీ గ్రాడ్యుయేట్ ఇంటికి వెళ్లి వారిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకే గ్రాడ్యుయేట్స్ తమ ఓటును నమోదు చేసుకునే వీలున్నందున గడువులోపు పని పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వం తీసుకువస్తున్న పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేలా కష్టపడాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర మాట్లాడుతూ త్వరలో జరుగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాగరబోయిన శ్రీరాములు, కీసర దిలీప్ రెడ్డి, కోరుకొప్పుల మహేందర్‌గౌడ్, దుర్గాప్రసాద్, నీల శ్రీధర్, కాసాని బొందయ్య, మల్లేషం, నాగయ్య, వెంకటయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

నీటి సంపులో పడి బాలుడి మృతి



రక్షిత్ (ఫైల్)

కొత్తగూడ, జనవరి 20 : నీటి సంపులో పడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం వేలుబెల్లిలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వేలుబెల్లి గ్రామానికి చెందిన కొంపల్లి యాకయ్య-అని దంపతులకు కుమారుడు రక్షిత్ (4) ఉన్నాడు. శనివారం తల్లిదండ్రులు ఇంటి పనుల్లో నిమగ్నమైఉండగా రక్షిత్ ఆడుకొంటూ వెళ్ల నీటిసంపులో పడి మృతి చెందాడు. బాలుడి కోసం తల్లిదండ్రులు వెతకగా, నీటి సంపులో మృతదేహం కనిపించింది. దీంతో రక్షిత్ మృతదేహంను చూసి తల్లిదండ్రులు విలపించారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

రఘునాథపల్లి, జనవరి 20: మండల కేంద్రానికి చెందిన సిరికొండ మురళీ చారి (35) శనివారం రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడి ఉండవచ్చునని స్థానికులు తెలిపారు. బంగారం పని చేసే మురళీచారికి భార్య బిందు, కుమారుడు అర్జున్, కుమార్తె లాస్య ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో బలవన్మరణం



సురేష్ (ఫైల్)

గిర్మాజీపేట, జనవరి 20 : వరంగల్ ఖమ్మం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద మెడికేర్ ఆస్పత్రి సమీపంలో శనివారం రైలు కిందపడి శ్రీరాముల సురేష్ (45) ఆత్మహత్య చేసుకున్నట్లు వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ తెలిపారు. జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం తిడుగు గ్రామానికి చెందిన అవివాహితుడైన సురేష్ తన తల్లి, సోదరుడితో కలిసి మెడికేర్ ఆస్పత్రి సమీపంలోని బీఆర్ నగర్‌లో గుడిసె వేసుకుని ఉంటున్నారని, ఉర్సు బొడ్రాయి సమీపంలో సెలూన్ షాపు నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న సురేష్ అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ తెలిపారు. సెల్ ఫోన్ ఆధారంగా అతడి సోదరుడికి సమాచారం ఇచ్చి మృతదేహాన్ని మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ పి.రాజు తెలిపారు.

ఎస్‌ఎంసీ ఓటర్ల జాబితా విడుదల

బచ్చన్నపేట, జనవరి 20: పాఠశాలల్లో ఎన్నికల నగారా మోగింది. యాజమాన్య కమిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తం కావటంతో శనివారం పాఠశాలల్లో ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఓటరు జాబితాపై ఎలాంటి సందేహాలున్నా ఫిర్యాదు చేయవచ్చని నోడల్ ఆఫీసర్ మూర్తి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తెలిపారు. 24న తుది జాబితా విడుదల చేసి, 29న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహిస్తారని, ఇందులో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారని తెలిపారు. జాబితాలో పేర్లు ఉన్న తల్లిదండ్రులు ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు.

ఎన్నికల్లో పేరెంట్స్ పాల్గొనాలి..

జఫర్‌గడ్: ఈనెల 29న జరిగే పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్‌ఎంసీ) ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా పాల్గొనాలని జఫర్‌గడ్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్ కోరారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 లోపు పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, 22న అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి.. అభ్యంతరాలను స్వీకరిస్తామని, 24న అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేసి, 29న ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

జనగామ టౌన్, జనవరి 20: పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు 2021 మార్చి నుంచి రావాల్సిన లీటరుకు రూ.5 ఇన్సెంటివ్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ డిమాండ్ చేశారు. శనివారం జనగామలోని ప్రజా సంఘాల కార్యాలయంలో రాపర్తి సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 26.82 లక్షల కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నాయని చెప్పారు. అత్యధికంగా పాలు సేకరించడంలో రాష్ట్రంలోనే జనగామ ముందుందని, కానీ విజయ డైరీకి పాలు పోస్తున్న రైతులకు రెండు, మూడు దఫాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. దాణా, పెట్టుబడి ఖర్చులు పెరిగి పశుపోషణ భారంగా మారుతోందని, ఇప్పటికైనా రైతులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో మాచర్ల సారయ్య, రామావత్ మీట్యానాయక్, రవీందర్‌రెడ్డి, గండి అంజయ్య, మోకు భవాని, బొట్టు శివ, రామచొక్కం, యాకయ్య పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహావిష్కరణను

విజయవంతం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 20: మండలంలోని తాటికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రజక సంఘం మండల కన్వీనర్ అక్కెనపల్లి అంజయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం తాటికొండ గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐలోని సుధాకర్‌గౌడ్, మారపాక రాములు, మేకల మల్లేషం, సిద్దుల సుదర్శన్, పొన్న శ్రీనివాస్, కుసుమ రమేష్, నాగరాజు, ఎడమ శంకర్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రాజెక్టు ఇన్‌చార్జి మిశ్రా

జనగామ టౌన్, జనవరి 20: పశువులకు మెరుగైన వైద్య సేవలందించాలని జీవీకే ఈఎంఆర్ఐ రాష్ట్ర ప్రాజెక్టు ఇన్‌చార్జి మిశ్రా అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో '1962' ఎంవీసీ వాహనాన్ని ఆయన తనిఖీ చేశారు. వెహికల్‌లో పరికరాలు, మందులను పరిశీలించారు. బండి కండిషన్‌ను చెక్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాచారం అందిన వెంటనే 1962 సిబ్బంది అక్కడికి వెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస్, డాక్టర్ శిరీష, అఖిల్, కెప్టెన్ గుంటుపల్లి రమేశ్, హెల్పర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

జనగామలో కేంద్ర బలగాల కవాతు

జనగామ టౌన్, జనవరి 20: జనగామ పట్టణంలో కేంద్ర బలగాలు కవాతు చేశాయి. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం జనగామకు 67 మంది ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందిని పంపించింది. వారితో పాటు డివిజన్ పోలీసులు 38 మంది కలిసి మొత్తం 105 మంది శనివారం పట్టణంలో కవాతు చేశారు. హన్మకొండ రోడ్డులో గల గురుకుల పాఠశాల నుంచి ఆర్టీసీ చౌరస్తా మీదుగా రైల్వే స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌యాదవ్, ఎస్సైలు, పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

జఫర్‌గడ్, జనవరి 20 : మండలంలోని తీగారం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు కలకోట స్వామి, జిట్టబోయిన గోపాల్, కలకోట మైసయ్య, సింగపురం అశోక్, కలకోట శేఖర్ ఆర్టీసీ అధికారులను కోరారు. శనివారం వారు హన్మకొండ ఆర్టీసీ డిపో అధికారులను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో హన్మకొండ - స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి జఫర్‌గడ్ మండలం తీగారం, సూరారం మీదుగా తమ్మడపల్లి(జి) వరకు బస్సు సర్వీసు నడిచేదన్నారు. కొన్నేళ్ల క్రితం దాన్ని రద్దు చేయడంతో విద్యార్థులు, వ్యాపారులు, రైతులు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరారు.

ఎంపిక సరే.. కేటాయింపులేవి?

పల్లగుట్టలో డబుల్ ఇళ్ల కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు



పల్లగుట్టలో పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లు

చిలుపూర్, జనవరి 20 : నిలువ నీడ లేని నిరుపేదల కోసం నాటి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లు లబ్ధిదారులకు అందని ద్రాక్షగానే మిగిలాయి. అర్హులైన లబ్ధిదారులందరికీ ఇండ్లను పంపిణీ చేస్తామని ప్రకటించిన గత ప్రభుత్వం మండలంలోని నష్కల్, రాజవరం, చిలుపూర్ తదితర గ్రామాల్లో స్థలాన్ని కేటాయించినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. మండలంలోని పల్లగుట్టలో మాత్రం ముప్పై డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించిన ప్రభుత్వం ఏడాదిన్నర క్రితమే గ్రామ సభలు నిర్వహించి ఆగమేఘాల మీద లబ్ధిదారులను ఎంపిక చేసింది. కానీ, ఇప్పటివరకు వారికి ఇళ్లను కేటాయించలేదు. ఇళ్లలో కనీసం సీసీరోడ్లు, డ్రెయినేజీలు, ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి తదితర సౌకర్యాలు కూడా కల్పించలేదు. అయినప్పటికీ తమకు ఇళ్లను మాత్రం కేటాయిస్తే చాలని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక దృష్టి సారించి డబుల్ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఎంపిక చేసిన వారికి ఇళ్లు కేటాయించాలి..

దేవర భారతి, పల్లగుట్ట గ్రామస్థురాలు



గతంలో నిర్వహించిన గ్రామసభలో ఎంపిక చేసిన ప్రతీ ఒక్కరికీ ఇళ్లను కేటాయించాలి. సొంతిళ్ళు లేక ఏళ్ళ తరబడి ఇబ్బంది పడుతున్నాం. గ్రామసభలో తమను ఎంపిక చేసి ఏడాదిన్నర కావస్తున్నా అధికారులు తమకు ఇళ్ళను కేటాయించలేదు. ప్రస్తుతం గత్యంతరం లేక డబుల్ ఇళ్ళ కాలనీలోనే ఓ ఇంటిని శుభ్రం చేసుకుని జీవనం సాగిస్తున్నాం.

సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా..

సరస్వతి, తహసీల్దార్, చిలుపూర్ మండలం



పల్లగుట్టలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ళ పంపిణీ సమస్యను స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. లబ్ధిదారుల ఎంపికలో ఇద్దరు, ముగ్గురి పేర్ల విషయంలో ఏకాభిప్రాయం రాలేదు. ఉన్నతాధికారుల నివేదించి మరోసారి సమీక్షిస్తాం. త్వరలో ఇండ్లను కేటాయిస్తాం.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 20: మండలంలోని ఇప్పగూడెం గ్రామం నుంచి రంగరాయగూడెం గ్రామం మీదుగా కోమటీగూడెం వరకు చేనట్టిన రోడ్డు పునరుద్ధరణ పనులు నెలలు గడుస్తున్నా పూర్తి చేయకపోవడం పట్ల శనివారం మూడు గ్రామాలకు చెందిన సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ పనులు ప్రారంభించి ఏడాది కావస్తున్నా పూర్తి కాలేదని, ఈ రోడ్డుపై నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుంటారని, రోడ్డుపైన కంకర పరిచి వదిలివేయడంతో వారు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. మరో నెల రోజుల వ్యవధిలో మూడు గ్రామాల పరిధిలో సమ్మక్క-సారలమ్మ జాతర జరుగనున్నందున సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పైన చర్యలు తీసుకొని రోడ్డు పనులు పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొడెపాక యాకయ్య, గట్ల మల్లారెడ్డి, మంద ఇలిషన్, ఈదునూరి యాకయ్య, కత్తుల రాజు, నరసింహులు, మల్లయ్య, కుర్ర ఉప్పలయ్య, సోమయ్య, రాజు, యాదగిరి, శ్రీను, సతీష్, కిష్టయ్య, కరుణాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

23న చిలుపూర్‌లో వేలం పాటలు

చిలుపూర్, జనవరి 20 : చిలుపూర్ గుట్ట బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 23న వివిధ దుకాణ సముదాయాలు నిర్వ హించుకునేందుకు వేలం పాటలు నిర్వహిస్తున్నామని ఈవో భాగం లక్ష్మీప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. సంవత్సర కాల పరిమితికి గాను కొబ్బరికాయలు, పూజాసామగ్రి, గండదీపం వద్ద నూనె సేకరించుకునే హక్కు, వార సంతలో పశువుల క్రయ విక్రయ, దుకాణ పన్నుల వసూలు, కొబ్బరిముక్కలు ప్రోగు చేసుకోవడం, తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కుకు సంబంధించి 23న ఉదయం 11 గంటలకు వేలం పాటలు నిర్వహిస్తామని, ఆసక్తి గల వ్యాపారులు తగు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని ఈవో కోరారు.

రెండు గ్రామాల ఇన్‌చార్జిగా రాజు



రఘునాథపల్లి, జనవరి 20: మండలంలోని కుర్చపల్లి, అయ్యవారిగూడెం రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా కుర్చపల్లి గ్రామానికి చెందిన బాయికానీ రాజును నియమిస్తూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సింగపురం ఇందిర శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

రఘునాథపల్లి, జనవరి 20: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సిహెచ్.రఘుపతి అన్నారు. మండలంలోని గబ్బెట గ్రామంలో జాగృతి పోలీసు కళా బృందం సభ్యులు శనివారం కళాజాత నిర్వహించారు. బాల్య వివాహాలు, గుట్కా, గంజాయి తదితర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మూఢ విశ్వాసాలను నమ్మవద్దని, సైబర్ వలలో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో జాగృతి కళా బృందం ఇన్‌చార్జి ఏఎస్ఐ నాగమణి, హెచ్‌సీ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారయణ, విక్రమ్‌రాజ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

జఫర్‌గడ్, జనవరి 20: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను కూనూరు హైస్కూల్‌లో శనివారం నోడల్ అధికారి ఎండీ.పర్వేజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ నేతలు కోరుకొప్పుల రాజు, వి.శ్రీనివాస్, పి.భానుప్రకాశ్, రవి, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, యాదగిరి, సిరాజుద్దీన్, ఉపాధ్యాయులు రాజెందర్, రమేశ్, శంకర్, వేణుగోపాల్, స్వరూపారాణి, విజయశ్రీ, కరుణశ్రీ, గిరిజకుమారి, ఉమ పాల్గొన్నారు.

వేలం పాటల ఆదాయం రూ.6.22 లక్షలు



జీపీ కార్యాలయంలో వేలం పాటలు నిర్వహిస్తున్న జాతర కమిటీ

చిలుపూర్, జనవరి 20: మండల కేంద్రంలోని చిలుపూర్ గుట్టు (మబ్బుగుట్ట) సమ్మక్క సారలమ్మ జాతర వేలం పాటల ఆదాయం రూ.6. 22లక్షలు సమకూరిందని చైర్మన్ బోళ్ళ రాజ్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ అధ్యక్షతన, ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత -బాలరాజు సమక్షంలో జాతర నిర్వహణకు సంబంధించి వేలం పాటలు నిర్వహించారు. ఇందులో అమ్మవారి పెద్దతీర్థం రూ.3.72 లక్షలు, కోళ్ళ విక్రయానికి రూ.1. 65లక్షలు, బెల్లం (బంగారం), కొబ్బరికాయల విక్రయించేందుకు రూ.85 వేలకు దక్కించుకున్నారు. మొత్తంగా రూ.6.22 లక్షల ఆదాయం సమకూరడం శుభ పరిణామమని చైర్మన్ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి బాలరాజు, పిట్టల జంపయ్య, తౌటి సునిల్, గొల్లపల్లి వాసు, పిట్టల మహేందర్, తోట శ్రీనివాస్, నారగోని రాజు, కోల రమేష్, గనగోని నవీన్, సాలయ్య, దోకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలి: డీటీఎఫ్

పాలకుర్తి, జనవరి 20 : రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలు చేపట్టి, మెగా డీఎస్సీ నిర్వహించాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. శరీఫ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన గూడూరు జడ్పీఉన్నత పాఠశాలలో మాట్లాడారు. పెండింగ్‌లో ఉపాధ్యాయ సమస్యలపై డీటీఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో కమలాకర్‌రెడ్డి, సూర్యప్రకాష్, సదానందం, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, రమేష్, మధుకర్ ఉన్నారు.

స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

నర్మెట, జనవరి 20: స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడిగా నర్మెటకు చెందిన చుంచు శోభన్‌బాబును నియమించారు. ఈసందర్భంగా శోభన్‌బాబు మాట్లాడుతూ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశానుసారం స్వేరోస్ నెట్‌వర్క్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా బుగులు వెంకన్న వార కల్యాణం

చిలుపూర్, జనవరి 20: చిలుపూర్ గుట్ట బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి వార కల్యాణం కన్నుల పండువగా జరిగింది. శనివారం ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు వెంకటేశ్వర స్వామి - పద్మావతి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తుల సమక్షంలో కల్యాణం జరిపించారు. హన్మకొండకు చెందిన కట్టంగూరి ప్రకాశ్‌రెడ్డి - సరోజ, రంజిత్‌రెడ్డి - స్వాతిల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఈవో లక్ష్మీప్రసన్న, స్వామి వారి నిత్యసేవకులు, ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు - కిరణ్మయి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, సంగోజు మోహనాచారి - శంకరలక్ష్మి, గుళ్ళపల్లి భవాని - శ్రీనివాస్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



కల్యాణానికి హాజరైన భక్తులు

బహుమతులు అందించిన లయన్స్

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 20: స్టేషన్ ఘన్‌పూర్ పీహెచ్‌సీలో కుటుంబ నియంత్రణ శిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న 24 మంది మహిళలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ పీడీజీ జాన్‌బన్నీ, అధ్యక్షురాలు ఇవాన్ బన్నీ మాట్లాడారు. అధిక జనాభా అనర్థదాయకమని, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునే వారిని ప్రతీ ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు జనార్ధన్, సంధ్య, మానస, సీహెచ్‌వోలు చింత వెంకటస్వామి, సాంబయ్య, క్లబ్ బాధ్యులు నిర్మల, మంజుల, ఆమంచ మధు, పి.వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను శుభ్ర పరిచిన బీజేపీ శ్రేణులు

జఫర్‌గడ్, జనవరి 20 : అయోధ్యలో నిర్మించిన రామమందిరంలో ఈనెల 22న శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని శనివారం బీజేపీ శ్రేణులు మండలంలోని పలు ఆలయలను శుభ్రం చేశారు. తమ్మడపల్లి(ఐ), .జఫర్‌గడ్, వడ్డెగూడెం, తిమ్మంపేట, షాపల్లి, సాగరం, కూనూరు తదితర గ్రామాల్లోని హనుమాన్, పోచమ్మ, దుర్గమ్మ తల్లి, రామాలయం, రేణుక ఎల్లమ్మ -శంతమహేశ్వరస్వామి, పెద్దమ్మ తల్లి, తదితర ఆలయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమదానం చేసి శుభ్రపరిచారు.

ఈ కార్యక్రమాల్లో తౌటి సురేశ్ గౌడ్, కోరుకొప్పుల నాగేశ్ గౌడ్, గడ్డం యాకయ్య, పోతోజు ఎల్లాచారి, సింగారపు రమేశ్, దుద్దుల చంద్రమౌళి, కోతి భాస్కర్ గౌడ్, గర్వందుల సతీష్ పాల్గొన్నారు.